RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com




RANGAREDDY, EDITION : 01, VOLUME :178 EDITOR: CHERUKU UPENDAR, DATE : SUNDAY 12 NOVEMBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 178 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : ఆదివారం 12 నవంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## దళితుల సీఎం కుర్చీ కేసీఆర్ కబ్జా

### భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ పోరాటంలో అన్ని వర్గాలు

మిగతా 2లో

## చికున్‌గున్యాకు ఫస్ట్ వ్యాక్సిన్ !

### - అమెరికా ఆమోదం




వాషింగ్టన్- ప్రభాత సూర్యుడు: దోమ కాటుతో వచ్చే చికున్‌గున్యాకు ప్రపంచంలోనే మొదటి వ్యాక్సిన్‌ను అమెరికా ఆరోగ్య శాఖ ఆమోదించింది. ఈ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఆరోగ్య ముప్పుగా ఆవిర్భవించనుందని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డిఎ)

మిగతా 2లో

### రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్
## దీపావళి శుభాకాంక్షలు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటామని, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ అని అన్నారు. దీపావళికి హిందూ సంస్కృతిలో .

మిగతా 2లో

## హైదరాబాద్‌లో కాలుష్య రహిత ప్రజా రవాణా అందించడమే లక్ష్యం

### - మంత్రి కేటీఆర్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఉమ్మడి ఏపీలో విద్యుత్, తాగునీటి సమస్యలు తీవ్రంగా

మిగతా 2లో

### తెలంగాణలో 4355
## నామినేషన్లు..!



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కీలక ఘట్టం ముగిసింది. నిన్నటితో నామినేషన్ల ప్రక్రియకు ముగింపు పలికారు. ఇక,

మిగతా 2లో

## చంద్రమోహన్ కన్నుమూత



ప్రముఖ సీనియర్ నటులు చంద్ర మోహన్ (82) ఇకలేరు. హృద్రోగ సమస్యతో బాధపడుతూ తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని జూబ్లిహిల్స్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న

మిగతా 2లో

# నీలం మధు దెబ్బకు... ప్రధాన పార్టీల్లో అయోమయం..!



### పటాన్‌చెరు నియోజకవర్గంలో తల్లడిల్లుతున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్



- కాంగ్రెసును చరిత్ర క్షమించదు
- తికమక పడుతున్న ప్రధాన పార్టీల రాష్ట్ర నాయకత్వం
- దామోదర్ రాజనర్సింహను కసిగా ఓడిస్తాము అంటున్న బిసి ముదిరాజులు
- చక్రం తిప్పిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్
- కాంగ్రెస్ పార్టీ చేసిన పనికి ప్రజల సానుభూతి







పటాన్‌చెరు- ప్రభాత సూర్యుడు

తెలంగాణ రాష్ట్రం మొత్తంలో చర్చనీయాంశమైన నియోజకవర్గం పటాన్ చెరువు ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు అంతుచిక్కని చిక్కుముడిగా ఏర్పడిన నియోజకవర్గం పటాన్ చెరువు. నీలం మధు అనే పేరు రాష్ట్రం నుండి ఢిల్లీ వరకు పోవడంలోనే యువకుడైన నీలం మధు చరిష్మా ఏ రేంజిలో ఉన్నదో అర్థమవుతుంది. నీలం మధుకు పార్టీలు మోసం చేసినవి కానీ ప్రజలు కాదన్న సంగతి స్థానికంగా చర్చించుకుంటున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ప్రారంభం నుండి చిత్తశుద్ధిగా పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల ముందుకు తీసుకొని పోయి పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేసిన వ్యక్తి నీలం మధు అని బి ఆర్ ఎస్ వ్యతిరేకులు సైతం ఒప్పుకుంటున్నారు. అటువంటి వ్యక్తి సేవలను బి ఆర్ ఎస్ పార్టీ గుర్తించకపోవడం, ఈసారి ఎన్నికల్లో టికెట్ నీకే ఇస్తామని ఒకవైపు కెసిఆర్, మరోవైపు కేటీఆర్, మాట ఇచ్చి తిరిగి గూడెం మహిపాల్ రెడ్డి కే పఠాన్ చెరువు టికెట్ ఇవ్వడంతో కలత చెందిన నీలం మధు బీసీ నినాదాన్ని ముందుకు తీసుకొచ్చి రాష్ట్రంలో 60 లక్షల ముదిరాజులు ఉన్నప్పటికీ ముదిరాజులకు 119 నియోజకవర్గాలలో ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడంతో బీసీ ముదిరాజుల సమాజాన్ని జాగృతం చేసిండు. చిట్కుల్ అనే చిన్న గ్రామానికి సర్పంచ్ అయినా నీల మధు రాష్ట్రంలోనే ముదురాజులకు ఒక ఆశ కిరణం అయ్యిండు. ఒక్కసారిగా రాష్ట్రంలోని ముదురాజులందరినీ కదిలించి ముదురాజులకు రాష్ట్ర నాయకుడు అయ్యాడు. ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలిచే స్థాయికి ఎదిగాడు. ఇది గమనించిన ఢిల్లీ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ హుటాహుటిన నీలమదును ఢిల్లీకి పిలిపించుకొని మూడు నాలుగు రోజులు చర్చోప చర్చలు చేసి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడైన మల్లికార్జున్ ఖర్గే మాట పై విశ్వాసం ఉంచి కాంగ్రెస్ కండువా ఢిల్లీలో వేసుకున్నాడు. వెంటనే పటాన్చెరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయమని ఏఐసీసీ పెద్దలు రాష్ట్ర పిసిసి పెద్దలు చెప్పడంతో పది రోజుల కాలయాపన తర్వాత ఎట్టకేలకు కాంగ్రెస్ అభ్యర్థిగా పటాన్ చెరువు నుండి నీలం మధు పోటీ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడం జరిగింది. దానితో నీలం మధు దాదాపు 25 ప్రచార రథాలను, వాహనాలను ఏర్పాటు చేసుకుని ప్రచారాన్ని మొదలు పెట్టే సమయంలోనే జాతీయ పార్టీగా చెప్పబడుతున్న కాంగ్రెస్ పార్టీ వెంటనే నీల మధు స్థానంలో ఇంకొక వ్యక్తికి టికెట్టు బదిలాయిస్తున్నట్లు చెప్పడంతో రాష్ట్రంలోనే చర్చనీయాంశమైన నియోజకవర్గంగా పటాన్ చెరు నిలిచింది. సరిగ్గా ఇదే సమయంలో ప్రభాత సూర్యుడు ప్రత్యేక ప్రతినిధి నీలం మదును సంప్రదించగా పథకం ప్రకారం తనపై కుట్ర జరిగిందని ఆ కుట్రకు సూత్రధారి అందోల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దామోదర్ రాజనర్సింహాని తన అక్క సును వెళ్ళబుచ్చాడు కుట్ర దారులకు ప్రధాన సూత్రధారి అయిన దామోదర్ రాజనర్సింహను ఆందోల్ నుండి పారగొడతామని ముదిరాజుల ఓట్లు అధికంగా ఉన్నాయని ఒక్క ఓటు కూడా రాజనర్సింహకు వేయరని చిత్తుచిత్తుగా ఓడిస్తారని అన్నారు. తమ బీసీ ముదిరాజు రాష్ట్ర నాయకత్వం అందోల్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. తడి బట్టతో కాంగ్రెస్ పార్టీ తన మెడను కోసిందని అన్నారు. తన రాజకీయ భవిష్యత్తును చిన్నాభిన్నం చేసిందని అన్నారు. సరిగ్గా ఇదే సమయంలో బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనను హక్కున చేర్చుకొని క్షణంలోనే రాష్ట్ర నాయకులతో బీఫామును పంపించి బి.ఎస్.పి పార్టీ పై పోటీ చేయాలని చెప్పడంతో వెంటనే బీఎస్పీ కండువా వేసుకొని పటాన్ చెరువు నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. వేల సంఖ్యలో తన అభిమానుల మధ్య శుక్రవారం నామినేషన్ వేసినట్లు తెలిపారు. దీనితో ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ వర్గాల ఓట్లతో ముందుకు పోతున్న బహుజన్ సమాజ్ పార్టీ వ్యూహంతో హిందుత్వమే తమ ఎజెండా అని హిందూ ఓట్లపై ఆధారపడి మతాన్ని రెచ్చగొడుతూ ఓట్లు సంపాదించి గెలవాలని బిజెపి వ్యూహానికి తూట్లు పడడంతో బిజెపి గెలుపు ఆశపై అడియాశలైనట్లు రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ లు అయోమయంలో పడ్డాయి. కాంగ్రెస్ స్వయం తప్పిదంతో అయోమయంలో పడింది. దిక్కుతోచని స్థితిలో బి.ఆర్.ఎస్ పడింది. బిజెపి ఆశలు అడియాశలు అయినాయని స్థానికంగా ప్రజలు అనుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రధాన పార్టీల రాష్ట్ర నాయకత్వాలు తలలు పట్టుకునే స్థితికి నెట్టబడ్డారని బాహాటంగానే ప్రజలు అనుకుంటున్నారు. యువకులలో, బీసీ వర్గాలలో, మైనారిటీ వర్గాలలో, మహిళల్లో, నిరుద్యోగ యువతలో నీలం మదుకు అపారమైన సానుభూతి పెరిగిందనడంలో ఎటువంటి సందేహం లేదు. అటు ఇటు పోయి బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై గంపగుత్తగా ప్రజలు ఓట్లు వేసి రాష్ట్రంలోనే మొట్టమొదటి గెలిచే సీటుగా పటాన్ చెరువు నియోజకవర్గం నిలుస్తుందని బీసీ వర్గాలలోని అన్ని కులాల ప్రజలతోపాటు మైనారిటీ వారు కూడా అంటుండడం కొసమెరుపు.

## చికున్‌గున్యాకు ఫస్ట్ వ్యాక్సిన్ !

(మొదటిపేజీ తరువాయి)
హెచ్చరించింది. యూరప్‌కు చెందిన వాల్నెవా కంపెనీ ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధిపరిచింది. ఇక్స్‌చిక్ పేరుతో దీన్ని మార్కెటింగ్ చేస్తారు. 18ఏళ్లకు పైబడిన వారికి మాత్రమే ఈ వ్యాక్సిన్ వేసేందుకు అనుమతించారు. ఇక్స్‌చిక్ వ్యాక్సిన్‌కు అమెరికా గురువారం ఆమోదముద్ర వేయడంతో ఇక వైరస్ ప్రబలంగా వున్న దేశాల్లో వ్యాక్సిన్ పంపిణీ వేగమందుకుంటుందని భావిస్తున్నారు. జ్వరంతో పాటూ తీవ్రమైన జాయింట్ల నొప్పిని కలిగించే ఈ చికున్‌గున్యా ఎక్కువగా ఆఫ్రికా, ఆగేయాసియా, అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది. గత 15 ఏళ్లలో భారత్‌సహా వివిధ దేశాల్లో 50లక్షల మంది ఈ వ్యాధి బారిన పడ్డారు. వృద్ధుల్లో, ఇప్పటికే ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారిలో ఈ వైరస్ ఇంకా తీవ్రతను కలగజేస్తుందని ఎఫ్‌డిఎ పేర్కొంది. ఈ వ్యాధి లక్షణాలు కొన్నిసార్లు నెలలు లేదా సంవత్సరాలు కూడా కొనసాగే అవకాశం వుంది. దీనివల్ల మరణాలు చాలా అరుదు. ప్రస్తుతానికి ఈ వ్యాధికంటూ ప్రత్యేక చికిత్స లేదు, సాధారణ జ్వరం, నొప్పులకు వాడే మందులే వాడుతున్నారు.

## రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ దీపావళి శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)
**విశేషమైన** ప్రాశస్త్యమున్నదన్నారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. మనలో అంతర్‌జ్యోతి వెలిగినప్పుడే జీవితంపై స్పష్టత ఏర్పడి ప్రతి రోజు పండుగలా ఆవిష్కృతమవుతుందన్నారు. మనం పయనించే ప్రగతిపథంలో అడుగడుగునా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేసీఆర్ సూచించారు. ప్రజల సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పటాకులు కాలుస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకలశుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.

## హైదరాబాద్‌లో కాలుష్య రహిత ప్రజా రవాణా అందించడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)
ఉండేవని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో గతంలో తరచూ విద్యుత్ కోతలు, తాగునీటి కోసం నిరసనలు జరిగేవని చెప్పారు. హైదరాబాద్‌లో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "మిషన్ భగీరథ ద్వారా హైదరాబాద్‌లో తాగునీటి సమస్య లేకుండా చేశాం. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. హైదరాబాద్‌లో కాలుష్య రహిత ప్రజా రవాణా అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. నగరంలో 24 గంటల తాగునీటిని అందించాలన్నదే మా స్వప్నం. మెట్రోను రాబోయే 10 ఏళ్లలో 415 కి.మీ విస్తరించాలన్నదే మా ఎజెండా" అని మంత్రి కేటీఆర్ తెలిపారు.

## తెలంగాణలో 4355 నామినేషన్లు..!

(మొదటిపేజీ తరువాయి)
ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు భారీ సంఖ్యలో స్వతంత్రులు నామినేషన్లు దాఖలు చేశారు. కొందరు క్యాండిడేట్స్ భారీ ర్యాలీలతో ఆర్‌ఓల ఆఫీసులకు వెళ్లి నామినేషన్ వేశారు. కొన్ని నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల నుంచి సీట్లు దక్కని వారు రెబల్స్‌గా కూడా పోటీ చేస్తున్నారు. అయితే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4355 మంది నామినేషన్లు వేశారు. తెలంగాణలో మొన్నటి వరకు కేవలం 2,474 నామినేషన్లు దాఖలు కాగా.. శుక్రవారం చివరిరోజు 2327 పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక, గురువారం రోజున ప్రముఖ నేతలు ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ నెల 13వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అభ్యర్థులు 15వ తేదీలోపు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు అని తెలిపింది.

## కాంగ్రెస్‌లోకి విజయశాంతి



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** విజయశాంతి కాంగ్రెస్‌లో చేరతారని పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేడో, రేపో ఆమె కాంగ్రెస్ గూటికి వస్తారన్నారు. ప్రస్తుతం విజయశాంతి బీజేపీలో ఉన్న విషయం తెలిసిందే. కానీ, ఎన్నికల సమయంలో కూడా ఆమె పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గనడం లేదు. దీంతో గత కొన్ని రోజులుగా విజయశాంతి పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే బీజేపీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే.

# దళితుల సీఎం కుర్చీ కేసీఆర్ కబ్జా



(మొదటిపేజీ తరువాయి)
పాల్గొన్నాయి. అధికారంలో వచ్చాక బీఆర్ఎస్ అందరినీ విస్మరించింది. ఎన్నో బలిదానాల తర్వాత తెలంగాణ ఏర్పడింది. దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ మాట తప్పారు. దళితుల సీఎం కుర్చీని కేసీఆర్ కబ్జా చేశారు. మాదిగ సామాజికవర్గాన్ని కూడా విస్మరించారు. తెలంగాణ అస్థిత్వాన్ని బీఆర్ఎస్ కాపాడలేకపోయింది. దళిత బంధుతో మాదిగలకు న్యాయం జరగలేదు. 3 ఎకరాల భూమి హామీని బీఆర్ఎస్ నిలబెట్టుకోలేదు. దళితబంధు పథకం వల్ల బీఆర్ఎస్ నేతలకే మేలు జరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళిత విరోధులు. ఆ రెండు పార్టీలతో దళితులు జాగ్రత్తగా ఉండాలి. కొత్త రాజ్యాంగం పేరుతో కేసీఆర్ అంబేద్కర్‌ని అవమానించారు. కాంగ్రెస్ అంబేద్కర్‌ను ఎన్నికల్లో రెండుసార్లు ఓడించారు. కాంగ్రెస్ పార్లమెంట్‌లో అంబేద్కర్ చిత్రపటం కూడా పెట్టలేదు. అంబేద్కర్‌కు భారతరత్న కూడా కాంగ్రెస్ ఇవ్వలేదు. మేం వచ్చాకే అంబేద్కర్ ఫొటో పెట్టాం.. భారతరత్న ఇచ్చాం. గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీదే. తెలంగాణ అస్తిత్వాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కాపాడలేకపోయింది." అని మోడీ విమర్శించారు.

### ఎస్సీ వర్గీకరణకు మరో కమిటీ

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు.. మాదిగ విరోధులని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభకు ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యారు. "ఎంతో ప్రేమతో నన్ను ఈ సభకు ఆహ్వానించారు. మందకృష్ణ నా చిన్న తమ్ముడు. ఇంత ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేయాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోంది. సామాజిక న్యాయానికి మేం కట్టుబడి ఉన్నాం. స్వాతంత్ర్యం వచ్చాక అనేక ప్రభుత్వాలను చూశారు. ఆ ప్రభుత్వాలకు, మా ప్రభుత్వానికి తేడా గమనించాలి. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. అనేది మా విధానం. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ 30 ఏండ్లగా పోరాటం చేస్తున్నారు. మూడు దశాబ్దాల మాదిగల ఉద్యమానికి నా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నా. పేదరిక నిర్మూలనే మా ప్రథమ ప్రాధాన్యం. న్యాయం చేస్తామని అనేక పార్టీలు మిమ్మల్ని వాడుకున్నాయి. మీరంతా వన్ లైఫ్. వన్ మిషన్‌లా పోరాటం చేస్తున్నారు. మీ బాధలు పంచుకునేందుకే నేను ఇక్కడకు వచ్చాను.

మాదిగలకు అన్యాయం జరిగిందని మేం భావిస్తున్నాం. 30 ఏండ్ల పోరాటానికి నాయకత్వం వహిస్తున్న మందకృష్ణ నిజమైన యోధుడు. అహింసా మార్గంలో ఉద్యమించిన ప్రతి ఒక్కరికీ నమస్సులు. మాదిగల ఉద్యమాన్ని గుర్తించాం.. గౌరవిస్తాం. మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా మీతో కలిసి పనిచేస్తా. ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నాం. మీ పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నాం. మీ హక్కుల సాధనలో మా తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తాం. త్వరలోనే కమిటీ వేస్తాం.. మీకు న్యాయం జరిగేలా చూస్తాం. బంగారు తెలంగాణ నిర్మాణానికి కలిసి పనిచేద్దాం. మీ పోరాటానికి అండగా ఉంటానని పూర్తి భరోసా ఇస్తున్నా అన్నారు.

### అన్ని వర్గాలకు ఫలాలు అందాలనేదే మా విధానం: కిషన్ రెడ్డి

పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహా సభలో కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలని అంబేద్కర్ చెప్పారని, అన్ని వర్గాలకు ఫలాలు అందాలనేదే తమ విధానమని స్పష్టం చేశారు. మందకృష్ణ మాదిగను అనేక రకాలుగా బెదిరించారని, ప్రధాని రావడమే మనం సాధించిన తొలి విజయమని కిషన్‌రెడ్డి అన్నారు.

# చంద్రమోహన్ కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)
ఆయన శనివారం ఉదయం సుమారు తొమ్మిది గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. చంద్రమోహన్‌కు భార్య జలంధర, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతితో తెలుగు చిత్రసీమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆస్పత్రి నుంచి శనివారం మధ్యాహ్నం ఫిల్మ్‌నగర్‌లోని చంద్రమోహన్ నివాసానికి భౌతికకాయాన్ని తరలించారు. అమెరికాలో ఉన్న చిన్న కుమార్తె మధుర మీనాక్షి వచ్చిన తర్వాత సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన మేనల్లుడు కృష్ణప్రసాద్ తెలిపారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 1943 మే 23న జన్మించిన చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్ రావు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. 1966లో రంగులరాట్నం సినిమాతో అరంగేట్రం చేశారు. పలు తమిళ సినిమాల్లోనూ నటించారు. తన నటనకుగానూ ఫిలింఫేర్, నంది అవార్డులు అందుకున్నారు. 'పదహారేళ్ల వయసు', 'సిరిసిరిమువ్వ' సినిమాల్లో ఆయన నటనకు



ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డులు దక్కాయి. 1987లో 'చందమామ రావే' సినిమాకు ఉత్తమ హాస్యనటుడిగా నంది అవార్డు, 2005లో 'అతనొక్కడే' సినిమాకు ఉత్తమ సహాయ నటుడిగా అవార్డు అందుకున్నారు.

### ప్రముఖుల సంతాపం

చంద్రమోహన్ మరణంతో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నటులు పవన్‌కల్యాణ్, ఆర్.నారాయణమూర్తి, శివకృష్ణ, నటి ప్రభ, సినీ రచయిత పరచూరి గోపాలకృష్ణ తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. చంద్ర మోహన్ మృతికి సంతాపం ప్రకటిస్తూ పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సామాజిక మాధ్యమాల్లో స్పందించారు. దశాబ్దాలుగా తెలుగు ప్రేక్షకులను చంద్రమోహన్ అలరించారని తెలంగాణ సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. ఆయన మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటని తెలిపారు. చంద్రమోహన్ స్ఫూర్తితో ఎందరో నటీనటులుగా ఎదిగారన్నారు. తెలుగు చిత్రసీమకు చంద్రమోహన్ చేసిన సేవలను కెసిఆర్ స్మరించుకున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, నటులు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, జూనియర్ ఎన్‌టిఆర్, సాయి ధరమ్ తేజ్, కల్యాణ్‌రామ్, టిడిపి నేత లోకేశ్ తదితరులు సంతాపం ప్రకటించారు.

# హర్యానాలో కల్తీ మద్యంతో 19 మంది మృతి.. ఏడుగురు అరెస్ట్

**చండీఘర్- ప్రభాత సూర్యుడు:** కల్తీ మద్యం తాగి 19 మంది మరణించిన ఘటన హర్యాలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ఏడుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు శనివారం తెలిపారు. అరెస్ట్ చేసిన వారిలో కాంగ్రెస్ నేత, జననాయక్ జనతా పార్టీ (జెజెపి) నేత కుమారులు కూడా ఉన్నట్లు వెల్లడించారు. యమునానగర్, అంబాలాలోని పలు గ్రామాల్లో ఈ మరణాలు సంభవించాయి. దీంతో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. మద్యం డీలర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పోలీసులు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే లిక్కర్ డీలర్స్ గురించి సమాచారం అందించేందుకు గ్రామస్తులు భయపడుతున్నారని అన్నారు. అంబాలా జిల్లాలో ఉత్తరప్రదేశ్‌కి చెందిన ఇద్దరు కార్మికులు కల్తీ మద్యంతో గురువారం మరణించినట్లు పోలీసులు తెలిపారు. అంబాలాలోని నిషేధిత ఫ్యాక్టరీలో తయారు చేస్తున్న సుమారు 200 మద్యం డబ్బాలను సీజ్ చేశామని అన్నారు. మద్యం తయారికి వాడిన వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ కేసును విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని



(సిట్)ని ఏర్పాటు చేసినట్లు యమునా నగర్ పోలీసులు ప్రక టించారు. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వ తీరుపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. గతంలో ఇటువంటి ఘటనలు జరిగినా బిజెపి ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదని ప్రతిపక్షాలు ధ్వజమెత్తాయి.

## సంపాదకీయం

# దారి తప్పుతున్న టెక్నాలజీ

టెక్నాలజీ దారి తప్పుతోంది. ఏఐ ఉపయోగించుకొని ఫేక్ వీడియోలు చేస్తూ పరువులు తీస్తున్నారు.. పెరిగిన ఏఐ సాంకేతిక వినియోగంతో ఈజీగా మారి, ఇంటర్నెట్‌ను ముంచెత్తుతున్న ఈ డీప్ ఫేక్‌లపై మళ్ళీ చర్చ రేగింది. వ్యక్తిగత స్వేచ్ఛ, గోప్యత, గౌరవం మొదలు జాతీయ భద్రత దాకా అన్నిటికీ ముప్పుగా మారుతున్న ఈ సాంకేతికతకు ప్రభుత్వం ముకుతాడు వేయాల్సిన అవసరాన్ని తెరపైకి తెచ్చింది. లిఫ్టులో అడుగిడుతున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సరైన ఓ బ్రిటిష్ ఇండియన్ మహిళ వీడియోను తీసుకొని, ఆమె ముఖం బదులు ప్రముఖ సినీ నటి రష్మికా మందన్న ముఖాన్ని తగిలించిన డీప్ ఫేక్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, వివాదం రేపింది. అది మరిచిపోక ముందే నటి కత్రినా కైఫ్ పైనా ఇలాగే మరో నకిలీ వీడియో బయటకొచ్చిందిరకరకాల సాంకేతిక విధానాల ద్వారా బొమ్మలు, వీడియోలు, ఆడియోల్లో ఒక మనిషి స్థానంలో మరో మనిషి రూపాన్నీ, గొంతునూ అచ్చు గుద్దినట్టు ప్రతిసృష్టించి, డిజిటల్‌గా తిమ్మినిబమ్మిని చేయడమనే 'డీప్ ఫేక్' ఇప్పుడు ప్రపంచమంతటినీ పట్టిపీడిస్తున్న చీడ. నిజానికి, ఫోటో?షాపింగ్ ద్వారా బొమ్మలు మార్చే పద్ధతి చాలా కాలంగా ఉన్నదే. కానీ, శక్తిమంతమైన మెషిన్ లెర్నింగ్,కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఇట్టే బురిడీ కొట్టించేలా వీడియోలు, ఆడియోలు చేయడం డీప్ ఫేక్‌ను పదునైన అస్త్రంగా మార్చేశాయి.అసలు ఏదో, నకిలీ ఏదో కనిపెట్టేందుకు పలు పద్ధతులు లేకపోలేదు. అయితే, అసలు సంగతి వివరించేలోగా సోషల్ మీడియా పుణ్యమా అని నకిలీ సమాచారం క్షణాల్లో లోకాన్ని చుట్టేస్తోంది. చివరకు నాసిరకం డీప్‌ఫేక్‌లు సైతం జనం మనసులో అనుమానాలు రేపి, అసలు సిసలు సమాచారాన్ని వెనక్కి నెట్టేస్తున్నాయి. వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. పోనుపోనూ సాంకేతికత పదును తేరి, అందరికీ అందుబాటులోకి వస్తే, డీప్‌ఫేక్‌లు నైసు తేలతాయి. అప్పుడిక అసలు, నకిలీలలో తేడాలు పసిగట్టడం ఇంకా కష్టం. కంపెనీలు, రాజకీయ పార్టీలు, నేతలు తమకంటూ సొంత ఇమేజ్ సృష్టించుకోవడానికీ, పెంచుకోవడానికీ, చివరకు ప్రత్యర్థులపై బురదచల్లడానికి ఫేక్ న్యూస్‌ను ఆసరాగా చేసుకుంటున్న తీరు చూస్తున్నాం. ఫలితంగా, అవి జనం మానసిక స్థితిపై ముద్ర వేసి, వారు తీసుకొనే నిర్ణయాలను ప్రభావితం చేయడమూ జరుగుతోంది. సమాచారం కోసం ఆన్‌లైన్‌పై అధికంగా ఆధారపడడం, సామాన్యుల్లో సైతం ఇంటర్నెట్ వినియోగం పెరిగాక వచ్చిన కొత్త తలనొప్పులివి.బాట్లు, ట్రోల్స్, ప్రభావం చూపే ప్రచారాలు... ఇలా పేర్లు ఏమైనా, అన్నిటి పనీ ఒకటే! ఆన్‌లైన్‌లో తమకు కావాల్సినట్టు కథనాలు వండివార్చడమే! మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్స్ వగైరా ఆధునిక సాంకేతికతల పుణ్యమా అని త్వరలోనే పూర్తిగా ఏఐ సృష్టించిన వార్తా కథనాలు, పాడ్ కాస్ట్‌లు, డీప్ ఫేక్ చిత్రాలు, వీడియోలతో కూడిన డిజిటల్ ప్రపంచాన్ని మనం పంచుకోవాల్సిన పరిస్థితి. మనం ఊహించలేనంత స్థాయిలో, వేగంతో ఇవన్నీ డిజిటల్ ప్రపంచాన్ని ముంచెత్తనున్నాయి. ఓ అధ్యయనం ప్రకారం 2018 నాటికి కనిపెట్టిన డీప్‌ఫేక్‌లు 10 వేల లోపే! ఇవాళ ఆన్‌లైన్‌లో వాటి సంఖ్య లక్షల్లోకి చేరింది. పైగా, డీప్‌ఫేక్ వీడియోల్లో 98 శాతం ఆడవారిపై చేసినవే.బాధిత ప్రపంచ దేశాల్లో 6వ స్థానం మనదే! ఆ మాటకొస్తే, 2020లోనే అజ్ఞాత సేవగా సాగిన 'డీప్ న్యూడ్' గురించి పరిశోధకులు బయటపెట్టారు. ఒక వ్యక్తి ఫోటోలను వారి అంగీకారంతో సంబంధం లేకుండా, క్రమం తప్పక అందించడం ద్వారా నకిలీ నగ్నచిత్రాలను సృష్టించే ఆ సర్వీస్‌పై రచ్చ రేగింది. పలు పాశ్చాత్య దేశాల్లో అరెస్టులు, దర్యాప్తులు, చట్టాల్లో మార్పులు జరిగాయి. కాలంతో పాటు సాంకేతికత మారి, జనజీవితంపై దాడి చేస్తున్న సమయంలో మన ప్రభుత్వాలు అవసరమైన కట్టుదిట్టాలు, చట్టాలు చేయకపోవడం సమస్య. ఫిర్యాదు చేసిన 24 గంటల్లో సోషల్ మీడియా సంస్థలు సదరు మార్ఫింగ్ కంటెంట్‌ను తొలగించాలన్న రూలు ఇప్పటికే ఉంది. కానీ, డీప్ ఫేక్‌లను ముందే అరికట్టే చర్యలు అవసరం. అమెరికా లాంటి చోట్ల అరకొర చట్టాలతోనైనా ఆపే ప్రయత్నం జరుగుతోంది. ప్రధానంగా మహిళలపై సాగుతున్న ఈ హేయమైన దాడిని అడ్డుకుంటే అది సభ్య సమాజానికే అవమానం.

# తెలంగాణలో ప్రజాశాంతి పార్టీ యాక్టివ్‌గా ఉంది : కేఏ పాల్



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** తెలంగాణలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల గురించి ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. యాక్టివ్‌గా ఉన్న ప్రజాశాంతి పార్టీని యాక్టివ్‌గా లేదని అధికారులు ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణలో ప్రజాశాంతి పార్టీకి 80 సీట్లు వస్తున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయని కేఏ పాల్ పేర్కొన్నారు. సీఈవో వికాస్ రాజ్, డిప్యూటీ సీఈవో సత్యవాణి తమ ఉద్యోగాలు పోయినా పర్లేదు అని నిజాలు చెప్పారని ఆయన అన్నారు.ఒక చిన్న పార్టీకి సింబల్ ఇవ్వలేదని లద్ధాఖ్ ఎన్నికలు రద్దు చేశారని.. ఈ క్రమంలోనే తన పార్టీకి సింబల్ అండ్ ఇనాక్టివ్ చేసినందుకు కోర్టులో పిటిషన్ వేస్తున్నానని కేఏ పాల్ తెలిపారు. డోంట్ ఓట్ లేదా ఓట్ నోటా ట్యాగ్‌తో ప్రజల్లోకి వెళ్తామన్నారు. అంబేద్కర్ అండ్ గద్దర్ ఆశయాలను నెరవేర్చుకుందామని ప్రజలకు సూచించారు. ప్రజాశాంతి పార్టీ పోటీలో లేదు కాబట్టి ఎన్నికలను ప్రజలు బహిష్కరించాలని కోరారు. మంద కఌష్ణ మాదిగకు మోడీ కోట్లు ఇచ్చి సభ పెట్టించారని ఈ సందర్భంగా ఆరోపణ చేశారు.

# కాంగ్రెస్‌తోనే రామగుండంలో వెలుగులు



**రామగుండం- ప్రభాత సూర్యుడు:** చీకట్లో మగ్గుతున్న రామగుండంలో వెలుగులు రావాలంటే కాంగ్రెస్ గెలవాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండంలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ఓపెన్ కాస్ట్ మైనింగ్‌లు బంద్ చేయిస్తానన్న సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారన్నారు. ఇసుక, బొగ్గు, బూడిద ఏదీ వదలకుండా దోచుకుని ఇక్కడి ఎమ్మెల్యే బంధిపోటు దొంగలా మారారని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబానికి కప్పం కడుతుండు కాబట్టే మళ్లీ ఎమ్మెల్యేకు టికెట్ కేటాయించారని వ్యాఖ్యలు చేశారు. సింగరేణి కార్మికుల ఎన్నికలను కోర్టుకు పోయి వాయిదా వేయించారన్నారు. కేసీఆర్ మొగోడే అయితే సింగరేణి ఎన్నికలను ఎందుకు జరపలేదని ప్రశ్నించారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ, ఉద్యోగాల భర్తీ జరగాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. ప్రతీ నెలా రేషన్ సన్న బియ్యం రావాలంటే కాంగ్రెస్ గెలవాలన్నారు. మహిళలకు ప్రతీ నెలా రూ.2500 రావాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ రావాలని చెప్పుకొచ్చారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని హామీ ఇచ్చారు. బిల్లు చూడగానే కరెంట్ షాక్ కొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు, కౌలు రైతులకు ప్రతీ ఏటా ఎకరాకు రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేలు అందిస్తామన్నారు. చేయూత పథకం ద్వారా నెలకు రూ.4000 పెన్షన్ అందిస్తామని తెలిపారు. సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# వరంగల్ లో హాట్ టాపిక్‌గా నాగజ్యోతి, యశస్వినీ రెడ్డి






**వరంగల్- ప్రభాత సూర్యుడు:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు నారీమణులు హాట్ టాపిక్ అయ్యారు. వారిలో ఒకరు ములుగు నుండి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి కాగా, మరొకరు పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న హనుమాండ్ల యశస్విని రెడ్డి. వీరద్దరు కూడా తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగుతుండటం విశేషం.నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్రలో ఓటమి ఎరుగని నేత, ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రి ఒకసారి ఎంపీగా, వరుసగా గెలిచి వరంగల్ ఉమ్మడి జిల్లా రాజకీయ ముఖచిత్రంలోనే ప్రత్యేక ముద్ర వేసుకున్న నేత ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావుపై ఒకసారి పోటీచేసిన వారు రెండోసారి పోటీ చేసిన చరిత్ర లేదు. రెండోసారి ఆ ప్రత్యర్థులు వేరొక నియోజకవర్గాన్ని వెతుక్కోవాల్సిందే..! లేదంటే పోటీ నుండి విరమణ పొందాల్సిందే..! అంతటి రాజకీయ చరిత్ర కలిగిన ప్రజ్ఞాశాలి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలలో బాహుబలిగా ప్రత్యేక ముద్ర వేసుకున్న ఎర్రబెల్లిపై పోటీ చేయడమంటే సాహసమే. అలాంటి రాజకీయ ఉద్దండుడి పై 26 ఏళ్ల యువ నాయకురాలు పోటీకి సిద్ధపడింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యశస్విని రెడ్డి బరిలోకి దిగుతోంది.మొదట ఎన్నారై ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున పాలకుర్తి నుండి బరిలోకి దిగుతుందని భావించినప్పటికీ, భారతదేశ ప్రభుత్వం ఆమెకు పౌరసత్వం నిరాకరించింది. ఈ క్రమంలో ఆమె కోడలు యశస్విని రెడ్డిని బరిలోకి దింపారు. ఏ మాత్రం రాజకీయ అనుభవం లేని ఆ యువ నాయకురాలిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాలకుర్తి నుండి పోటీకి పెట్టింది. ఇంతటి రాజకీయ ఉద్దండుడిని ఎదురుకోవడం యశస్విని రెడ్డికి పెద్ద సవాల్‌గా మారింది. చిన్న వయస్సులో సాహసానికి పూనుకున్న యశస్విని రెడ్డి, చివరి వరకు నిలబడుతుందా లేదా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.మరోవైపు వరంగల్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుండి మహిళా ఫైర్ బ్రాండ్‌గా ప్రత్యేక ముద్ర వేసుకున్న నేత సీతక్క అలియాస్ అనసూయ. ములుగు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సీతక్కపై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బడే నాగజ్యోతిని కేసీఆర్ బరిలోకి దింపారు. 29 ఏళ్ల వయసు కలిగిన నాగజ్యోతి తన జీవితంలో మొట్ట మొదటిసారి శాసనసభ ఎన్నికలకు పోటీ చేస్తుంది. ములుగు నియోజక వర్గంలో ప్రత్యేక ముద్ర వేసుకున్న సీతక్కపై నాగజ్యోతి పోటీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. నాగజ్యోతి గెలుస్తుందా..? సీతక్క హ్యాట్రిక్ విక్టరీ సాధిస్తుందా..? అనే చర్చ కొనసాగుతుంది.బడే నాగజ్యోతి వయసులో చిన్నదయినప్పటికీ కేసీఆర్ రాజకీయ వ్యూహంతోనే ఆమెను బరిలోకి దింపారు.. కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కది బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి ది దాదాపుగా ఒకే నేపథ్యం. ఒకే సామాజిక వర్గం. ఇద్దరిదీ ఉద్యమ చరిత్రే. సీతక్క ప్రత్యక్షంగా బందూకు పట్టి నక్సలైట్ ఉద్యమం నుండి జనజీవన స్రవంతిలోకి అడుగుపెట్టి ప్రజాప్రతినిధిగా ఎదిగారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి తల్లిదండ్రులు ఇద్దరు అదే అజ్ఞాత జీవితంలో అసువులుబాశారు. ఈ నేపథ్యంలోనే తన తండ్రి పోరాట చరిత్రను ఎన్నికల అస్త్రంగా మలుచుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. 29 ఏళ్ల యువ నాయకురాలు సీతక్కను ఎదుర్కోగలుగుతుందా.? లేదా అనే చర్చ మొదలైంది. చూడాలి మరీ ఎన్నికల్లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారో..!

# పరకాలలో చతుర్ముఖ పోటీ





**వరంగల్- ప్రభాత సూర్యుడు:** అధికారమే లక్ష్యంగా ఏకతాటిపైకి వచ్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. కర్నాటక ఎన్నికల్లో వచ్చిన జోష్‌తో తెలంగాణలోనూ సత్తా చాటాలని చూస్తోంది. ప్పటికే మొదటి విడత అభ్యర్థుల జాబితా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రెండో జాబితా విడుదల కోసం మేధో మథనం చేస్తుంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో ఢిల్లీ స్థాయిలో కసరత్తు జరుగుతుంది. గెలుపు గుర్రాలను మాత్రమే బరిలో దింపేలా ఫ్లాన్ చేస్తోంది. అంతే ధీటుగా అసమ్మతి నేతలను దారికి తెచ్చుకునేందుకు బుజ్జగింపులు వేగవంతం చేస్తోంది.అయితే కొన్ని నియోజక వర్గాల్లో కొత్త నేతల ఎంట్రీతో టిక్కెట్ ఫైట్ ఆసక్తికర చర్చగా మారింది. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పరకాల నియోజకవర్గం నుండి నలుగురు నాయకులు టిక్కెట్ రేసులో ఢీ అంటే ఢీ అనుకుంటున్నారు. ఇప్పటికే ఇద్దరు పాత నాయకులు మీసాలు మెలేసుకుంటుంటే.. తాజాగా మరో ఇద్దరు కొత్త నాయకుల ఎంట్రీతో టీ కప్పులో తుఫాన్ వాతావరణం నెలకొంది. టిక్కెట్ రేసులో ఎవరికి వారు తగ్గేదే లే అంటున్నారు.కొద్ది రోజులుగా మాజీ ఓఎఅ కొండా మురళి నియోజక వర్గ ఇంచార్జ్ ఇనుగల వెంకట్రామిరెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. గతంలో కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు దిగాయి. అందులో భాగంగా పరకాలలో స్థానిక కాంగ్రెస్ నేతలు సత్యాగ్రహ దీక్షకు దిగారు. అయితే కొండా సురేఖ, ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి వర్గీయుల మధ్య ఈ సందర్భంగా విభేదాలు బయటపడ్డాయి. ఇరు వర్గాలు బహిరంగంగానే బాహాబాహీకి దిగాయి. అప్పటి నుంచి రెండు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది.ఈ ఇద్దరు నాయకులు పరకాల టిక్కెట్ కోసం ఎవరికి వారు ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పారు. ఈ ఇద్దరు నేతలు ఎవరికీ వారు టిక్కెట్ కోసం పోటీ పడుతున్నారు. తాజాగా మరో ఇద్దరు కొత్త నేతలు ఎంట్రీ ఇచ్చారు. టిక్కెట్ మాకే అనే ధీమాతో ఉన్నారు. అన్ని హామీలతో పార్టీ కండువా కప్పుకున్నామని అప్పుడే కార్యకర్తలను ఏకం చేసే పనిలో పడ్డారు. వారిలో ఈ మధ్యే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న రేవూరి ప్రకాశ్ రెడ్డి, మాజీ మావోయిస్ట్ జాగర్ల అశోక్ అలియాస్ ఐతు ఈ ఇద్దరు టిక్కెట్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు.. హన్మకొండ జిల్లా పరకాల అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఏ నాయకుడు రెండు సార్లు గెలిచిన చరిత్రలేదు. 2014, 2018 ఎన్నికల్లో వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చల్లా ధర్మారెడ్డి తన పేరిట సరికొత్త రికార్డు నమోదు చేసుకున్నారు. కొత్త చరిత్రను సృష్టించారు. తెలంగాణ కాంగ్రెస్ లో మహిళా ఫైర్ బ్రాండ్ గా ప్రత్యేక గుర్తింపున్న కొండా సురేఖపై 2018లో గెలిచి తనకంటూ ఓ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ఇప్పటిదాకా పరకాలలో ధర్మారెడ్డికి నల్లేరుపై నడకలా సాగిన రాజకీయ ప్రయాణానికి బ్రేకులు వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సొంత పార్టీలోనే ఆశావహులు పెరగడం, ఓఎం ప్రమేయం లేకుండానే కార్యక్రమాలు నిర్వహించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. దీనికి తోడు నియోజకవర్గంపై ఫోకస్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా తిరిగి నిలబెట్టుకోవాలని తెగ ప్రయత్నాలు చేస్తోంది.దీంతో పరకాల టిక్కెట్ ను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ.. ఇక్కడి నుండి బలమైన నేతను బరిలోకి దింపాలని యోచిస్తోంది. నర్సంపేట నుండి గతంలో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన రేవూరి ప్రకాశ్ రెడ్డి గతంలో భారతీయ జనతా పార్టీ చేరిపోయారు. తెలంగాణ ఎన్నికల సమయంలో మారిన రాజకీయ పరిణామాలతో బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఇప్పటికే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం పరకాల టిక్కెట్ ఆఫర్ చేసినట్లు సమాచారం.. ఇక గాజర్ల అశోక్ అలియాస్ ఐతుకు కూడా మంచి పట్టుంది. బీసీ నేత, ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబం. ములుగు సీతక్క తరహాలోనే పరకాల నుండి మాజీ మావోయిస్టును బరిలోకి దింపడం వర్కవుట్ అవుతుందని కాంగ్రెస్ అధిష్టానం బావిస్తుంది. టిక్కెట్ మాట దేవడెరుగు నలుగురు నేతలు తలోదారి పట్టడంతో కాంగ్రెస్ నాలుగు ముక్కలైందని ద్వితీయ శ్రేణి క్యాడర్ తల పట్లు పట్టుకుంటున్నారు. పరకాలలో గెలుపు కోసం కసరత్తు చేస్తున్న పార్టీ నాయకత్వం ఈ ఆ అసంతృప్తి నేతలను ఎలా సంతృప్తి పరుస్తుందో చూడాలి?

## అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలి



**నిజామాబాద్ - ప్రభాత సూర్యుడు:** కర్ణాటకలో కాంగ్రెస్ పాలనా తీరును చూసి అక్కడి ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, బిజెపి నేత ఈటల రాజేందర్ రెండు స్థానాల్లో పోటీ చేయడంపై ఆమె సెటైర్లు వేశారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు రేవంత్, ఈటల తీరు ఉందని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో వారికి వాతలు తప్పితే ఫలితం ఉండదన్నారు. నిజామాబాద్‌లో గోసంగి సామాజికవర్గం ఆత్మీయ సమ్మేళనంలో కవిత పాల్గన్నారు. కాంగ్రెస్, బిజెపి నేతల తీరుపై మండిపడ్డారు. కర్ణాటకలో చక్కదనం లేదుగానీ అక్కడి సీఎం కామారెడ్డికి వచ్చి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో అభివఅద్ధి ఏం జరిగిందో ఆలోచించి.. ప్రజలు ఓటు వేయాలని కవిత కోరారు.

## సిపిఐ పార్టీలోకి భారీ చేరికలు




**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు:** ఎన్నికల వేళ సిపిఐ పార్టీలో భారీ చేరికలు మొదలయ్యాయి. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టి అన్నారం ఆర్కె నగర్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి ఆధ్వర్యంలో క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకుడు రాజు గౌడ్ తోపాటు సుమారు 200 మందికి పైగా సిపిఐ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్కె నగర్ లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డిని ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ సింగ్ నాయక్, తట్టి అన్నారం కాంగ్రెస్ నాయకులు దేవిడివేణుగోపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసాడు మంచిరెడ్డిని ఆశీర్వదించండి

### మంచిరెడ్డి మౌనిక ప్రశాంత్ రెడ్డి



**ఆదిభట్ల - ప్రభాత సూర్యుడు :** నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించాడని, మళ్లీ ఇంకోసారి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని మంచి రెడ్డి మౌనిక ప్రశాంత్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధి యంపి పటేల్ గూడ గ్రామంలో మంచి రెడ్డి మౌనిక ప్రశాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని తనదైన శైలిలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి, అన్ని రకాలుగా అభివృద్ధి చేశాడని తెలిపారు. చేసిన అభివృద్ధిని చూసి మంచిరెడ్డికి మళ్లీ ఒకసారి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు.

## పదేండ్ల పరిపాలనలో అంతా అవినీతే..

**బెజ్జంకి - ప్రభాత సూర్యుడు :** రాష్ట్ర ప్రజలు తెలంగాణ వాదంపై ఉన్న అభిమానంతో బీఆర్ఎస్ పార్టీకి పదేండ్లు అధికారం కట్టబెడితే అభివృద్ధి పేరునా అంతా అవినీతికి పాల్పడి దోపిడీ చేశారని మానకొం డూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. శనివారం మండల పరిధిలోని గూడెం,లక్ష్మీపూర్,వీరాపూర్, తోటపల్లి గ్రామాల్లో కవ్వంపల్లి సత్యనారాయణ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అందరి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో రాష్ట్ర ప్రజలందరికి అమలు చేస్తామని కవ్వంపల్లి తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# జోరుగా కొనసాగుతున్న బిఆర్ఎస్ ప్రచారం

### - అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి - బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :** మండల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రచారం అట్టహాసంగా మొదలైంది. శనివారం ఉదయం ఏడు గంటలకు మొదలైన ప్రచార కార్యక్రమం రాత్రి 8 గంటల వరకు గువ్వలేటి నుండి రోడ్ షో చిన్న రావిరాల, బండ రావిరాల, కవాడి పల్లి అబ్దుల్లాపూర్ మెట్, జన్నారం కాలనీ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్ మెట్టు మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించామని అన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించామని, మహిళలకు అత్యధిక పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూసామని తెలిపారు. బండ రావిరాల మైనింగ్ జోన్ బాధితులకు తగిన న్యాయం చేకూర్చామని, మళ్లీ గెలిపిస్తే పూర్తిస్థాయిలో లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. ఎం కె ఆర్ ఫౌండేషన్ ద్వారా సుమారు 6000 మందికి పైగా విద్యార్థులకు ఉన్నత విద్యా బోధన చేస్తూ ప్రతిభావం తులుగా తీర్చిదిద్దుతున్నామని, అంతేకాకుండా ఫౌండేషన్ ద్వారా దాదాపు 1500 మంది వరకు ఉద్యోగాలు లభించాయని తెలిపారు. కొంగరకలాన్ లో ఏర్పడే ఫాక్స్ కాన్ కంపెనీలో 15 వేల వరకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, దీని ద్వారా నియోజకవర్గ నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేసి మళ్లీ గెలిపిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని హామీ ఇచ్చారు. సర్పంచులు సురకంటి వనజ శ్రీనివాస్ రెడ్డి, ముద్దం వీరస్వామి యాదవ్, ఎంపీటీసీ దంతూరి అనిత మహేందర్ గౌడ్, చేగురి వెంకటేష్, నాయకులు పూజారి చక్రవర్తి గౌడ్, మొగుళ్ల జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే నేడు సాక్ష్యం

**■ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ■ జోరుగా కారు గుర్తు ప్రచారం ■ గ్రామాలలో పూలమాలలతో ■ బతుకమ్మ దీపాలతో మంచిరెడ్డికి ఘన స్వాగతం**





**యాచారం - ప్రభాత సూర్యుడు :** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి యాచారం మండలంలోని ప్రచారం ప్రారంభించి చౌదర్ పల్లి, ధర్మనగూడ గ్రామం, చింతుల్ల, బాష్మోని గూడ, నజ్దిక్ సింగారం, అయ్యవారి గూడ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.గ్రామాల చౌరస్తాలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వం ద్వారా చేసిన అభివృద్ధిని, గ్రామస్థులు పొందిన సంక్షేమాన్ని వివరించి ఓట్లను అభ్యర్థించారు. గ్రామాలలో పూల మాలలతో, బతుకమ్మ, దీపాలతో మంచిరెడ్డి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ప్రతీ గ్రామంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంతో ప్రతీ ఇంట్లో కళ్యాణ లక్ష్మి, సాది ముబారక్ కెసిఆర్ కిట్టు, ఆసరా పింఛన్లు, రైతు బంధు,ఏదో ఒక లబ్ది పొందామంటూ, గత ప్రభుత్వాల వల్ల ఎలాంటి లబ్ది ఎరగలేమని, మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు ధీమా వ్యక్తం చేశారు. ఎంకేర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగం పొందిన యువకుల కుటుంబాలు మంచిరెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటామని, గల్లీలో మీ తరపున మేము ప్రచారం చేస్తామని మంచిరెడ్డి అన్నారు. చింతుల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కే. అనిల్ రెడ్డి పలువురితో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టను యాక్సెప్ట్ చేయొద్దు




**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** సోషల్ మీడియా మోజులో పడ్డ ఇద్దరు బాలికలు వెనుకా ముందూ ఆలోచించకుండా అపరిచితుల నుంచి వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్‌ను యాక్సెప్ట్ చేశారు! తీయని మాటలతో వారు చేసే చాటింగ్ మాయలో పడి వీడియో కాల్స్ చేశారు. వారికి తమ ఫొటోలు, వీడియోలూ పంపారు! వాటిని మార్ఫింగ్‌తో అశ్లీలంగా మార్చేసిన దుండగులు, మళ్లీ వారికే పంపి బ్లాక్‌మెయిల్ చేశారు. బాలికలను తాము ఉన్న చోటుకు రప్పించి వారిపై అత్యాచారానికి ఒడిగట్టారు. దారుణాన్ని ఆలస్యంగా తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగుచూసింది. గత రెండు నెలల్లో జరిగిన ఈ వేర్వేరు ఘటనలను మీడియాతో పంచుకుంటూ సీపీ సందీప్ శాండిల్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ఘటనల్లోనూ తల్లిదండ్రుల నిర్లక్ష్యం ఉందని, పిల్లలతో తల్లిదండ్రులు మన సు విప్పి మాట్లాడిన సందర్భాలు చాలా తక్కువ అని వెల్లడించారు. సోషల్‌మీడియా వేదికగా మహిళలు, అమ్మాయిలపై జరుగుతున్న వేదింపులు, అఘాయిత్యాలపై శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్టులను యాక్సెప్ట్ చేయొద్దని, వారి తీయటి మాటలకు పడిపోయి ఫొటోలు, వీడియోలు పంపొద్దని సూచించారు. ఇక పిల్లలు ఏం చేస్తున్నారు? ఎవరితో స్నేహం చేస్తున్నారు? వారు చదువు ఎలా కొనసాగుతుంది? ఎక్కడికి వెళ్తున్నారు? ఎవరిని కలుస్తున్నారు? అనే అంశాలపై తల్లిదండ్రులు దృష్టిపెట్టాలని సూచించారు. సోషల్‌మీడియా వేదికగా సైబర్ నేరగాళ్ల చేతిలో వేధింపులకు గురవుతున్న మహిళలు, అమ్మాయిలు ఇకపై ధైర్యంగా వారిని ఎదుర్కోవాలన్నారు. సైబర్ నేరగాళ్లు ఫొటోలు, వీడియోలు మార్ఫిం గ్ చేసి బ్లాక్ మెయిల్ చేసినా, ఒంటరిగా బయటకు పిలిచి అఘాయిత్యాలకు, అత్యాచారాలకు పాల్పడటానికి ట్రై చేసినా.. 'హైదరాబాద్ సీపీ మేరా భాయ్.. దమ్ముంటే ముందుకు రారా చూసుకుందాం' అని సవాల్ చేయండి. అని సూచించారు. అవసరమైతే వెంటనే తనకు (8712660001–సీపీ), 9490616555 – సైబర్ క్రైమ్) ఫోన్ చేసి వివరాలు చెప్పాలని సూచించారు. తనతో పాటు హైదరాబాద్ సిటీ పోలీసులను బాధితులు తమ కుటుంబ సభ్యులుగా భావించాలని సూచించారు. ఫోన్‌చేసి చెప్పినా, వివరాలు వాట్సాపలో పంపినా బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215